# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక **వార్త**

బుధవారం 06 మార్చి 2024


## మహిళలకు ఆటల పోటీలు ప్రారంభం

కడప కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప జియోను కళాశాల క్రీడా ప్రాంగ ణంలో మహిళా ఉద్యోగుల ఆటల పోటీలు ప్రారంభించిన జిల్లా ఎన్‌జీవో మహిళా విభాగం ఆటల పోటీలను జిల్లా ఎన్జీవో అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, పీఈటటీ ఎస్.కిరణ్‌ల ఆధ్వర్యంలో ఆటల పోటీలు జరిగాయి. మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షులు నిర్మల జ్యోతి, కన్వీనర్ భారతి ఆధ్వర్యంలో మహిళలు షాట్‌పుట్, జావెలిన్‌త్రో, రన్నింగ్, మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా విభాగం నాయకులు కృష్ణకుమారి, సునీత, జానకి, పద్మజ, లక్ష్మి, జ్యోతి, ఎ.కె.పద్మ, అరుణమ్మ, గాయత్రి, చందన, రోజా, ఎన్‌జీవో నాయకులు నిత్య, శ్రీనివాసులు, సైల్వేర్‌రెడ్డి, నాగార్జున, పద్మనాభం, కాటమయ్య, కమాల్ బాషా, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు

**- బెదిరింపులకు లొంగను...- జై భీమ్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటా..**

**- వివేకా కేసులో అప్రూర్ దస్తగిరి సంచలన వ్యాఖ్యలు**



కడప క్రైం, మార్చి 5, ప్రభాతవార్త: సొంత చిన్నాన్న వైఎస్.వివేకా హత్య చేయించిన ఏపీ సీఎం జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదని వివేకా కారు డ్రైవరు అప్రూవర్ దస్తగిరి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళ వారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో దస్తగిరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను జైల్లో ఉన్నప్పుడు శంకర్ రెడ్డి కుమారుడు చైతన్య బెదిరింపులకు పాల్పడ్డా డని ఆ సమయంలో తనకు బెయిల్ ఇప్పించేందుకు న్యాయవాదులెవరూ ముందుకు రాలేదన్నారు. జై భీమ్ పార్టీ వ్యవస్థాపకులు శ్రావణ్‌కుమార్ తనకు బెయిల్ పిటీషన్‌పై బయటకు రప్పించారని జైభీమ్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటానని దస్తగిరి తెలిపారు. తనను వైసీపీ శ్రేణులు బెదిరించారని ఆ సమయంలో శ్రావణ్ కుమార్ ఆదుకున్నారన్నారు. ప్రలోభాలకు లొంగనని ఎన్ని అడ్డంకులు సృష్టించినా పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని ఈ సందర్భంగా తెలిపాడు. సొంత చిన్నాన్ననే చంపించిన జగన్ ఇతరులపై నెట్టించడం జరుగుతుందని ఆయనకు ఓట్లు అడిగే హక్కు లేదని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

## పండగలా ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ

**ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి**



మైదుకూరు మార్చి 5, ప్రభాతవార్త

మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలో జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమం మంగ్లవారం డిసియల్ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, సమన్వయకర్త నాగిరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడైన,ఎక్కడైన సమావేశం జరిగినపుడు ఎవరైన ఇళ్లు లేనివారు ఉన్నార అని అడిగితే ఎఒక్కరు కూడా నాకు ఇళ్లు లేదు అనే మాట వినపడ కూడదనే ఉద్దేశ్యంతో కులాలను, మతాలను, వర్గాలను చూడకుండా ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలతో పాటు ఇళ్లు కట్టించి వారి పేరుమీద ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే నియోజక వర్గంలో 3796 మందికి ఇంటి స్థలాలు మరియు ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే 3780 మందికి సొంత స్థలాల్లో ఇండ్లు నిర్మించడం జరిగిందని నియోజకవర్గం మొత్తం 7576 మంది లబ్దిపొందారన్నారు. మైదుకూరు మునిసిపాలిటీలో 2127మందికి స్థలాలు ఇచ్చి వాటిలో ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. 907 మంది సొంత స్థలాల్లో ఇండ్లు నిర్మించడం జరిగిందన్నారు.ఇంతకు ముందు ప్రభుత్వంలో కనీసం ఒక ఇండ్లైన కట్టించారా అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మేలు చేసింటే మరలా ఒటు వేసి ఆశీర్వదిస్తే ఈ పథకాలతో పాటు మరిన్ని పథకాలు మనకు నేరుగా ఇంటికే వస్తాయన్నారు. చెప్పిన మాట ప్రకారం ఇచ్చే ముఖ్యమంత్రి కావాల లేకుంటే మాటలు చేప్పే చంద్రబాబు కావాల ఆలోచించుకోవలసినదిగా లబ్దిదారులకు తెలియ జేప్పారు. కార్యక్రమంలో మైదుకూరు వైస్ మండల ప్రసిడెంటుఉటుకూరు రఘురామిరెడ్డి,మార్కెట్ యార్డు ఛైర్మెన్ శ్రీమన్నా రాయణ రెడ్డి, వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ మదీన దస్తగిరి,మూలే భరత్ రెడ్డి, షరీఫ్, మహిళా అధ్యక్షురాలు కిరణ్మాయి,మూలే సరస్వతమ్మ ఎమ్మార్వో, మునిసిపల్ కమీషనర్ తదితర వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## 16న జాతీయ లోక్ అదాలత్

కడప లీగల్, మార్చి 5, ప్రభాతవార్త

ఈనెల 16వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం 08562-258622, 244622 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

# ప్రశాంత పోలింగ్‌కు కృషి చేయాలి

**కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

రాయచోటి, మార్చి 5, ప్రభాత వార్త :



త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి ప్రశాంత పోలింగ్ నిర్వహణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టర్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, పోలీసు శాఖ అధికారులతో ఎన్నిక లకు చేపట్టాల్సిన భద్రత, ప్రణాళికల అంశంపై జిల్లా ఎస్పీ బి. కృష్ణారావుతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల పోలింగ్‌ను నిష్పక్షపాతంగా పాదర్శకంగా, స్వేచ్ఛా యుత వాతా వరణంలో నిర్వహించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య పోలింగ్ నిర్వహించాలని ఆర్‌ఓలు, పోలీసు అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గంలో ఎన్ని స్టాటిక్ సర్వైలెన్స్ టీంలు ఏర్పాటు చేశారు, బులిటి మ్యాపింగ్ పటిష్టంగా రూపొందిం చాల ని, అబ్జర్వర్లను నియమించారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సున్నితమైన పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బలగాలతో కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతా వరణంలో తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అసాంఘీక కార్య కలాపాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకొంటా మన్నారు. త్వరలోనే మూడు కంపెనీల కేంద్ర బలగాలు కూడా వస్తాయని వారితో సున్నిత మైన అతి సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. భద్రతా పరంగా పోలీసుశాఖ నిర్వహించాల్సిన విధులపై సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన మదనపల్లె, తంబళ్లపల్లె, రాజంపేట నియోజకవర్గంలోని, నెల్లూరు సరిహద్దు ప్రాంతం బాలుపల్లెలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేస్తుందని ఎస్పి పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పి రాజ్ కమల్, డిఆర్‌ఓ సత్యనారాయణరావు, ఆర్‌డిఓలు రంగస్వామి, మోహన్‌రావు, హరిప్రసాద్, పీలేరు, తంబళ్లపల్లె ఈర్‌ఓలు రమా, రాఘవేంద్ర, ఏఇఆర్‌ఓలు, పోలీసు శాఖ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చిన సీఎం జగన్

**ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**



రాయచోటి, మార్చి 5, ప్రభాత వార్త :

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో 25వేల గృహాలు ఉన్నాయని, జగన్ ప్రభుత్వంలో పట్టణ పేదల కోసం నారాయణ రెడ్డి గారిపల్లె వద్ద జగనన్న కాలనీలో 6500 పక్కా గృహాలు మంజూరు కావడంతో ఇక్కడ మరో పట్టణం రూపుదిద్దుకుంటోందన్నారు. నారాయణ రెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో భూగర్భ డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, రహదారుల నిర్మాణం మౌళిక వసతులను కల్పించి ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామన్నారు. ఇంటి స్థలాలపై మహిళలకు సం పూర్ణ హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ కూడా చేసి హక్కు పత్రాలను అందిం చడం జరుగుతుందన్నారు. 6050 రిజిస్ట్రేషన్లకు గాను నేటికి 5395 రిజిస్ట్రేషన్‌లు పూర్తి అయ్యాయని, ఇంకా 655 మాత్రమే రిజిస్ట్రేషన్లు పెండింగ్ లో ఉన్నా యని, వాటిని కూడా త్వరతగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని సూచించారు. మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాష మాట్లాడుతూ అర్హతే ఆధారంగా ప్రభుత్వం ఇళ్ల పట్టాలను మంజూరు చేసి నేడు వారి పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుండడం ఒక చరిత్ర అని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, మార్కెట్ కమిటి ఛైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ తబ్రేజ్ ఖాన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, కొలిమి చాన్‌బాష, ఆసీఫ్ అలిఖాన్, అల్తాఫ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, బిసి సెల్ విజయభాస్కర్, బుజ్జిబాబు, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారురెడ్డి, హజరత్ ఖాదర్‌వలి, జిఎండి ఇర్షాద్, ఇంతియాజ్, మూసా తదితరులు పాల్గొన్నారు.

# రాత్రివేళ యథేచ్ఛగా ఎర్ర మట్టి అక్రమ తరలింపు

**చోద్యం చేస్తున్న అధికారులు**

సిద్ధవటం,మార్చి 5,ప్రభాతవార్త:



సిద్ధవటం మండల పరిధిలోని కడప రాజంపేట ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న కనుమలో పల్లె గ్రామ సమీపంలో ఎర్ర మట్టి అక్రమ తరలింపు జరుగుతున్న విషయంపై కొద్దిరోజుల క్రితం వార్త పత్రిక నందు తరలిపోతున్న ఎర్రమట్టి కథనం రావడంతో పగటిపూట ఎర్రమట్టి తరలింపును ఆపివేశారు తిరిగి కొద్ది రోజుల నుండి రాత్రి సమయంలో ఎర్రమట్టి తరలింపు కింది స్థాయి రెవెన్యూ అధికారుల అనధికార అనుమతులతో అడ్డు అదుపు లేకుండా ఎర్రమట్టి తరలింపు ప్రక్రియ యధావిధిగా కొనసాగుతున్నది. సదరు విషయమై రెవెన్యూ ఉన్నతాధికారులకు తెలిసిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉండడంతో యదేచ్ఛగా రాత్రి సమయంలో ఎర్రమట్టి తరలింపు జరుగుతున్న తీరును అడ్డుకోకుండా నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్న కింది స్థాయి రెవెన్యూ అధికారుల తీరుపై అటుగా పోతున్న ప్రయాణికులు సమీప గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రధాన రహదారి అనుకుని ఎర్రమట్టి తరలిస్తున్న పట్టించుకోని సంబంధిత అధికారులు నుదూర ప్రంతాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న విషయాలపై ఏ విధంగా స్పందిస్తారో వారి విజ్ఞతకే వదిలి వేయచ్చు ఇప్పటికైనా ఎర్రమట్టి తరలింపుకు అనధికార అనుమతులు ఇచ్చిన కిందిస్థాయి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ఇటువంటివి పునరావృత్తం కాకుండా ఉంటాయని సమీప గ్రామ ప్రజలు ప్రయాణికులు పలువురు

## నేడు కలిబండ నుండి రాంప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

చిన్నమండెం, మార్చి 5(ప్రభాతవార్త):



మండలంలోని కలిబండ గ్రామ కస్పా నుండి నేడు రాయచోటి నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధ వారం ఉదయం 9.30 గంటల సమయంలో గ్రామంలో వెలసిన పాలేటమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారం భిస్తారు. ఇక్కడ నుండి ప్రచారం ప్రారంభించడం అభ్యర్థి తండ్రి మాజీ శాసనసభ్యుడు, దివంగత నేత మండిపల్లి నాగిరెడ్డి అన్న దివంగత మండిపల్లి నారాయణరెడ్డి నుండి ఆనవాయితీగా వస్తుంది. వారు ఇక్కడ నుండి ప్రచారాన్ని ప్రారంభించి 15 సంవత్సరాలు శాసనసభ్యులుగా కొనసాగారు. వారినే ఆదర్శంగా తీసు కొని వారి అడుగుజాడల్లో నడుస్తున్న రాంప్రసాద్‌రెడ్డి తెలుగుదేశం శ్రేణులతో ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. ఈ ప్రచారానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొనాలని ఆయన కోరారు.

## భూ హక్కు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొరముట్ల



చిట్వేలి, మార్చి 5, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రేషన్‌తో కూడిన శాశ్వత నివాస స్థలాల ఇంటి స్థలాలను ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అర్హులకు పంపిణీ చేశారు. పేదలు ఆర్థిక స్వావలంభన సాధించినప్పుడే రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందని సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ కార్య క్రమాన్ని చేపట్టారన్నారు. తిరిగి జగనన్న ముఖ్యమంత్రి కావాలని దానికి మనమంతా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు ఎల్వీ మోహన్‌రెడ్డి, ఎంపీపీ చంద్ర, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ మల్లిశెట్టి వెంకటరమణ, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, డైరెక్టర్ లింగం లక్ష్మీకర్, తహసీల్దారు జ్ఞానేశ్వరి, ఎంపీడీవో రంగారావు, ఎంపీటీసీలు, సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేసిన ఏఎస్పీ



కడప క్రైం, మార్చి 5, ప్రభాతవార్త

ఈనెల 8వ తేదీ శివరాత్రి పర్వదినం నేపథ్యంలో ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ వెంకటరాముడు, సిద్దవటం మండలంలోని నిత్యపూజ కోన క్షేత్రంలో బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న, సిబ్బంది పాల్గొన్నారు.






# మైనార్టీ సోదరులకు అండగా ఉంటా

**- కొత్తపల్లి మెటర్నరీ ఆసుపత్రి నిర్మిస్తా**

**- మైనార్టీల ఆత్మీయ సమావేశంలో రాంప్రసాద్‌రెడి**



రాయచోటిటౌన్, మార్చి 5, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గం మైనార్టీ సోదరులకు అన్ని విధాలా అండగా ఉంటానని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాయచోటి పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మైనార్టీ సోదరి సోదరుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా బలాన్ని పెంపొందించే విధంగా రాయచోటి పట్టణంలో మున్సిపల్ వార్డులలో విస్తృత పర్యటనలు చేపట్టారు. పట్టణం లోని అన్ని వర్గాల ప్రజలతో పాటు వాణిజ్య సముదాయాల యాజమానులను ఆత్మీయంగా కలిసి తమ మద్దతును అభ్యర్థిస్తున్నారు. మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ముస్లీం యువత ఘన స్వాగతం పలికారు. సమావేశంలో మండిపల్లి మాట్లాడుతూ ముస్లీం మహిళలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తమను ఆశీర్వదించి, తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయని, ఎటువంటి షరతులు లేకుండా పేద ముస్లీం మహిళల వివాహానికి దుల్హన్ పథ కం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. మరీ కొత్తపల్లి ప్రాంతంలో నిరుపేద ముస్లీం కుటుంబాలు ఉన్నాయని, గర్భిణీ మహిళలకు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచిత మెటర్నటీ ఆసుపత్రిని నిర్మించి కొత్తపల్లిలోని అక్కా చెల్లెమ్మలకు కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి, ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం ప్రభు త్వం రావాలని తెలిపారు. అనంతరం మహిళలందరూ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మహ మ్మద్ అలి(కాలా) యూసుఫ్, అబ్బు, అబుకర్, సిద్దిఖ్, షాహుల్, కరామత్, ఎంహెచ్‌పిఎస్ సగీర్, ఆసిఫ్, పలువురు ముస్లీం మైనార్టీ యువకులు పాల్గొన్నారు.







## కలెక్టర్‌తో ఎమ్మెల్యే మేడా భేటీ

రాజంపేట అర్బన్ మార్చి 5, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్‌తో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. రాజంపేట నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రాజంపేట నియోజకవర్గానికి సంబంధించి రెండవ విడత అసైన్‌మెంట్ కమిటీ సమావేశం జరగలేదని కలెక్టర్‌కు చెప్పారు. ఈ సమావేశం నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. రెండవ విడతలో ఎస్సీ, బిసిలు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారని వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే మేడా పేర్కొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

పోలింగ్‌కేంద్రాలను మార్చే అవకాశం లేదు : ఆర్‌డిఓ మోహన్‌రావు

రాజంపేట అర్బన్ మార్చి 5, ప్రభాతవార్త



వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రధాన ఏర్పాట్లు అన్ని ఇప్పటికే పూర్తి చేసినట్లు ఆర్‌డిఓ మోహన్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పక్షాల నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో బారికేడింగ్, ఓటర్లకు మంచినీరు, సిబ్బందికి అవసరమైన ఇతర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లోనూ ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేయాలని టిడిఇ అసెంబ్లీ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు ఆర్‌డిఓను కోరారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు బత్యాల ఆర్‌డిఓ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన పోలింగ్‌కేంద్రాలు మార్పు చేసేందుకు ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. మార్పులు, చేర్పులకు గడువు ముగిసిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి మార్పులు ఉండబోవన్నారు. డబల్ ఎంట్రీ, ఒకే ఇంటి నెంబరుపై ఇతరులకు ఓటు ఉన్నట్లు గమనించామని చర్యలు చేపట్టాలని తెలిపారు. రాజకీయ పక్షాల నేతల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు పరిశీలించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని ఆర్‌డిఓ తెలిపారు. సమావేశంలో టిడిపి నేతలు సుబ్రమణ ం, ప్రతాప్‌రాజు, జనసేన నేత అతికారి దినేష్, రామా శ్రీనివాసులు, సిపిఎం నేత ఎం.యస్. రాయుడు, బిజెపి నేత ఆదినారాయణ పాల్గొన్నారు.

## 120 కి.మీ దూరం పల్లె వెలుగులో ప్రయాణం ఎలా?

రాజంపేట - నెల్లూరు సర్వీసుపై సర్వత్రా విమర్శలు

రాజంపేట అర్బన్ మార్చి 5, ప్రభాతవార్త



రాజంపే-నెల్లూరుకు సంబంధించి పల్లె వెలుగు బస్సును నడపడం విడ్డూరంగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. మంగళవారం రాజంపేట డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సును ఎక్స్‌ప్రెస్ సర్వీసుగా ఏర్పాటు చేశారు. దీనిపై ప్రయాణికులు మాట్లాడుతూ బస్సు కండీషన్ బాగాలేదనీ, లోపల సౌక ర్యాలు కూడా బాగా లేవని వాపోయారు. ఈ మార్గంలో ఘాట్ సెక్షన్ ఉందనీ, పల్లె వెలుగు బస్సును ఎలా వేస్తారని ఆర్టీసీ అధికారులపై వారు ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఘాట్ మార్గంలో కుదుపులకు ప్రయాణం చేయాలంటే కష్టమని వాపో తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి పల్లెవెలుగు బస్సును మార్చి ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## కానగూడూరులో భవిష్యత్తుకు గ్యారెంటీ

దువ్వూరు, మార్చి 05, ప్రభాతవార్త



మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ మంగళవారం కానగూడూరు గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే అమలు చేసే ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కు గ్యాస్ సిలిండర్లు, పిల్లలు ఎంతమంది చదువుతుంటే వారందరికి 15వేల రూపాయల నగదును గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పరిపాలన అన్ని రంగాల్లో విఫలమైందని ఇసుక, మట్టి దోపిడి తప్ప అభివృద్ధి ఎక్కడా లేదన్నారు. వైకాపా పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పేర్కొ న్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తానని, తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, మహేష్‌యాదవ్, రమణ, తహర్ హుస్సేన్, రాంబాబు పాల్గొన్నారు.

## ఆ నేత మా పార్టీలోకి వద్దు

ఖాజీపేట, మార్చి 05, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న మండలానికి చెందిన ఓ నేత రాకను వైకాపా నేతలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. మంగళవారం నాడు ఖాజీపేట మండల కేంద్రమైన ఓ కార్యాలయంలో వైకాపా సర్పంచులు, ఎంపీటీసీలు ఓ ముఖ్య నేత ఆధ్వర్యంలో రహస్య సమావేశం నిర్వహించారు. తేదేపా నేతను పార్టీలోకి రాకుండా నిలువరించాలని అందరూ ఏకపక్షంగా తీర్మానించారు. ఈ క్రమంలో తాము తీర్మానించిన విశయాన్ని ఓ ముగ్గురు వైసిపి నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెల్లారు. దీనిపై స్పందించిన ఆయన ఇప్పటికిప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని నాయకులకు తేల్చి చెప్పారు. తేదేపా నేత రాకను సర్పంచులు, ఎంపీటీసీలు అడ్డుకోవడం మండలంలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఆ టిడిపి నేత తమ పార్టీలోకి వస్తే తామదరంము పార్టీని వీడుతామని సమావేశంలో సర్పంచులు చెప్పినట్లు సమాచారం

## ప్రతి పౌర్ణమికి పుష్పగిరి గిరి ప్రదక్షిణ



ఖాజీపేట, మార్చి 05, ప్రభాతవార్త

ఈ నెలలో జరిగే పౌర్ణమి గిరి ప్రదక్షిణ వార్శికోత్సవంలో ప్రత్యేకతను సంచరించుకుంది. గిరి ప్రదక్షిణ కార్యక్రమం మొదలుపెట్టి ఈ పౌర్ణమికి సంవత్సరం పూర్తికావడం గడిచిన 11 గిరిప్రదక్షిణలు విజయవంతం కావడం వేల సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొనడం అందరి సహాయ సహకారంతో కార్తీకమాసంలో గురుదేవులు విరజానంద స్వామి బ్రహ్మంగారి మఠం కార్తీకదీపం ప్రజ్వలన చేయడం, వేల సంఖ్యలో ఈ కార్యక్రమాన్ని వీక్షించడం చరిత్రలో నిలిచి పోయిన అంశం. ఈ వార్శికోత్సవ మహోత్సవంలో 12కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ కొండ చుట్టూ కిలోమీటర్‌కు ఒక సూచిక బోర్డును ఏర్పాటుచేయాలని, ములపాక ప్రాతం గుట్టపై శిధిలావస్థలో ఉన్న దేవాలయంలో శివలింగము అమ్మవారి రాతి విగ్రహాలను శ్రీ బసిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ఖాజీపేట ఎమ్మార్వో, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వారిని అనుమతులు కోరుతూ అర్కియాజి అధికారులను, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజిను కలిసి పౌర్ణమి గిరి ప్రదక్షిణలో పాల్గొనాలని అధ్యక్ష కార్యదర్శులు భారవి బసిరెడ్డి, తులసీశ్వర్ రెడ్డి, కోన ఈశ్వర్ రెడ్డి, మీసేవ సుబ్రమణ్యం, ఉదయ్, సునీల్ పాల్గొన్నారు.

## జగన్ పాలనలో అందరికి సంక్షేమం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 05, ప్రభాతవార



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రొద్దుటూరు అభివృద్ధితో పాటు ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల వల్ల లబ్ది చేకూరిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రవసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో కౌన్సిలర్ మోపూరు రేవతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో పాటు సతీమని రాచమల్లు రమాదేవి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు ప్రతి ఇంటికి వెల్లి వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పధకాలు, అభివృద్ధిని వివరిస్తూ రాబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రేస్ పార్టీకి ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారుమునిరెడ్డి, సీఎస్ ఖాజా మొహీద్దీన్, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అధారిటి సభ్యులు కాకర్ల నాగశేశారెడ్డి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాక్సన్ రాఘవరెడ్డి, కౌన్సిలర్లు మరియు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణి

ప్రొద్దుటూరు, మార్చి 05, ప్రభాతవార్త



యదువంశ వృక్షం కువైట్ ఉద్యమ వారి ఆధ్వర్యంలో స్వర్గీయ పునగాని రోశయ్య యాదవ్ పునగాని సుబ్బరాయుడు యాదవ్ జ్ఞాపకార్థం వారి కుమా రులు పునగాని వెంకటేష్ యాదవ్, వెంకట సుబ్బయ్య యాదవ్‌ల సహకారంతో సూపర్‌బజార్ రోడ్డులోని ఆరు పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఉద్య స్టేట్ మహిళా అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవి చేతులమీదుగా మంగళవారం పంపిణి చేశారు. భారతి యాదవ్, శరత్ యాదవ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో భారతి యాదవ్ మాట్లాడుతూ ఇలా తండ్రిని జ్ఞాపకం చేసుకుంటూ నిరుపేద కుటుంబాలకు సరుకులు పంపిణి చేయడం హర్షణీయమన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకి గ్యారెంటీలో ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 05, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్త పల్లి పంచాయతీ పరిధిలోని మత్స్యకాలనీ ప్రాంతంలో మంగళవారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమంలో టిడిపి ఇన్చార్జి ప్రవీణ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెల్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఆరు ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత కరపత్రా లను ఆయన పంపిణి చేశారు. కార్యక్రమంలో జొన్నవరపు ప్రసాద్ రెడ్డి, సుబ్బరాయుడు, కమాల్‌బాష, ఖాజా, బాషా, హుస్సేన్, సురేష్, సుధాకర్, కానపల్లి దేవేంద్రారెడ్డి, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, మాజీ కౌన్సిలర్ నూర్జహాన్, ప్రొద్దుటూరు మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, ద్వారకానగర్ కిట్టు, శ్రీనివాసుల రెడ్డి, గంగా సుధాకర్‌యాదవ్, నాగాయ పల్లె బాలకృష్ణ, కుళాయిరెడ్డి, శూలం శివప్రసాద్, పొట్టిపాటి గంగాధర్, కృష్ణారెడ్డి, అంపావతిన నాగసుబ్బరాయుడు, టీఎన్‌టీయూసి పట్టణ అధ్యక్షుడు తమ్మి శెట్టి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, పూల వెంకటేష్, 39వవార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 7న ఖాజీపేటలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

ఖాజీపేట, మార్చి 05, ప్రభాతవార్త:

కడపలోని మాతృశ్రీ ఐవీఎఫ్ క్లీనిక్ ఆధ్వర్యంలో ఖాజీపేటలోని సాయి కృప హాస్పిటల్‌లో ఈనెల 7వ తేది గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మనీషా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు, లాప్రొస్కోపిక్ సర్జన్ డాక్టర్ వై.ప్రమోద శిబిరానికి విచ్చేసి వారిని ఉచితంగా పరీక్షిస్తారన్నారు. ఉచిత కౌన్సిలింగ్‌తో పాటు సంతానలేమికి గల కారణాలు తెలియజేసి తగు చికిత్స విధానాలపై చర్చిస్తారని తెలిపారు. శిబిరానికి విచ్చేసే దంపతులకు మాతృశ్రీ ఐవీఎఫ్ క్లీనిక్‌లో 30రోజులలోపు ఉచిత కన్సల్టేషన్ ఉంటుందన్నారు. దంపతులు తమ పాత రిపోర్టులను తీసుకొని రావాలని సూచించారు. పేర్ల నమోదు కొరకు 79956 29110 అనే నంబరుకు సంప్రదించాలని ఆమె కోరారు.

## స్టాలిన్ 71వ వర్ధంతి సందర్భంగా నివాళి

కడప ఎడ్యుకేషన్, మార్చి 5, ప్రభాతవార్త



రష్యా విప్లవ యోధుడు స్టాలిన్ అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న అన్నారు. స్టాలిన్ 71వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టాలిన్ చిన్న తనంలో పాఠశాల విద్యలో ఉత్తమ బాలుడుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర సహాయ కార్య దర్శులు అల్లాబకాష్, మనోజ్, అంజి, శివ, ఈశ్వర్, సుబ్రమణ్యం, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో గుణాత్మక విద్య

లక్కిరెడ్డిపల్లె, మార్చి 5, ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూల్లో పిల్లలకు మంచి గుణా త్మకమైన విద్యను అందిస్తు న్నామని ఆరో తరగతి ప్రవేశం కొరకు ఏపీ మోడల్ స్కూల్‌లో చేర్పించాలని ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి మంగళవారం ప్రాథమిక పాఠశా లను సందర్శించి ఉపాధ్యాయులకు అప్లికేషన్ అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తరగతి నుంచి ఏపీ మోడల్ స్కూల్లో సీబీఎస్ సిలబస్‌తో పాటు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఒకేషనల్ కోర్సులు, ఆంగ్లంలో సృజనాత్మకత విద్యను అందిస్తున్నామని మీ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్లో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు నిత్య పూజయ్య, సుధాకర్, శ్రీనివాసులు, ప్రధానో పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్తు నడుమ గంగ జాతర

లక్కిరెడ్డిపల్లె, మార్చి 5, ప్రభాతవార్త



ఈనెల 10, 11, 12 తేదీల్లో జరగనున్న గంగమ్మ జాతరను పటిష్ట బందోబస్తు నడుమ నిర్వహించనున్నట్లు లక్కిరెడ్డిపల్లె సీఐ జీవన్ గంగనాథ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై విష్ణు వర్ధన్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ అమ్మ వారికి చాందిని బండ్లు మొక్కుబడి ఉన్న వారు ముందుగా లక్కిరెడ్డిపల్లె పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలి పారు. చాందిని బండ్ల ఎత్తు పది అడుగుల లోపే ఉండాలన్నారు. జాతరలో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నామని దొంగ తనాలు, మద్యం విక్రయాలు, జూదాలుపై ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు, మార్చి 05, ప్రభాతవార్త



నియోజకవర్గాన్ని వివిధ అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత వైకాపా ప్రభుత్వానిదే అని మైదకూరు శాసనసభ్యులు ఎస్.రఘు రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులోని వనం వీధిలో 20లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. దర్గావీధిలో నీరు, మోటార్ కుసంబంధించి ఏడున్నర లక్షలతో ఏర్పాటుచేసిన మంచినీటి బోరును ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి జరగడం లేదని ప్రతిపక్షాలు విమర్శించడం శోచనీయం అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మార్కెట్‌యాడ్ చైర్మెన్ శ్రీమన్నారాయణరెడ్డి, వక్ప్‌బోర్డ్ చైర్మెన్ మదీన దస్తగిరి, సర్పంచ్ చంద్రాయుడు, మండల వైకాపా కన్వీనర్ చిరాకి గౌస్‌బాష, హరినాథ్ రెడ్డి, వీరారెడ్డి, వీవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న యాంటీ రయట్ డ్రిల్ శిక్షణ

కడప క్రైం, మార్చి 5, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఇటీవల ప్రారంభమైన యాంటీ రయట్ డ్రిల్ శిక్షణ ముమ్మరంగా కొనసాగు తోంది. 11వ రోజు మంగళవారం సివిల్, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది నూత నోత్సాహంతో శిక్షణలో పాల్గొన్నారు. ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు శిక్షణను పరిశీలించి సిబ్బంది స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆలోచనా విధానానికి తగ్గట్లుగా తాము మరింత మెరుగైన విధులు నిర్వర్తిం చేందుకు కార్యక్రమం ఎంతగానో దోహదపడిందని ఆయనకు కృతజ్ఞతలు తెలి పారు. సంఘ విద్రోహక శక్తుల వెన్నులో వణుకు పుట్టించేలా తాము సమర్థ వంతంగా విధులు నిర్వర్తించేలా కీలకంగా పని చేస్తుందన్నారు. మంగళవారం శిక్షణలో భాగంగా గ్యాస్ గన్‌తో షెల్ వినియోగించే విధానం, వజ్ర వాహన విని యోగం, లాఠీ డ్రిల్ అంశాలపై తర్పీదు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ మురళీధర్, ఆర్‌ఐలు ఆనంద్, వీరేష్, శివరాముడు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## మంచినీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

కలికిరి, మార్చి 5, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీరు అందించడమే ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. వేసవిలో సమీపిస్తుండడంతో గ్రామీణ ప్రాంతంలో మంచినీరు పరీక్షించేందుకు ప్రభుత్వం పరికరాల కిట్లను అందిం చింది. ఎంపీడీవో ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు వాటిని అందించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి నీటిని పరీక్షించి మంచినీరు అందించేలా చూడాలని వారిని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ పరశురాం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చక్ర పాణి, హౌసింగ్ ఇన్‌ఛార్జి ఏఈ వెంకటేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో మోటివేషన్ ప్రోగ్రాం

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 5, ప్రభాతవార్త



సాయిరాజేశ్వరి ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం బీటెక్ సెకెండియర్ విద్యార్థులకు కేసీ పుల్లయ్య ఫౌండేషన్ వారి సఫలా కార్యక్రమంలో భాగంగా హైదరాబాదుకు చెందిన ఆనంద్ సిరి ప్రగడ గారిచే మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండు రంగన్ రవి తెలిపారు. మోటివేటర్ ప్రగడ మాట్లాడుతూ ఈ రోజుల్లో కాలానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం, కృతజ్ఞత భావాలు కలిగి ఉండి జీవితం లో విజయం సాధించాలటే మనకున్న మేధస్సు సక్రమంగా వినియోగించు కోవడం, మనం ఇంజినీరింగ్ కోర్సు చేస్తున్నప్పటికీ లైఫ్‌లో మనకు ఇన్నర్ ఇంజినీరింగ్ అవసరం. ఉదామరణకు ఆటిట్యూడ్, ప్రవర్తన, నైపుణ్యాలు ఎంతో అవసమన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ మోటివేషన్‌లో చెప్పబడిన అంశాలను గుర్తించుకొని వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ శ్రీనివాసులురెడ్డి, హెచ్ఒడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జయచంద్రారెడ్డి గెలుపే నా లక్ష్యం

- తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండ్రెడ్డి

తంబళ్లపల్లె, మార్చి 5, ప్రభాతవార్త



తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్రారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేసి తంబళ్లపల్లె వైకాపా అరాచక పాలనకు చరమ గీతం పాడుతామని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కొండ్రెడ్డి ధీమాగా చెప్పారు. మంగళవారం టీడీపీ అభ్యర్థి జయ చంద్రారెడ్డి తంబళ్లపల్లెలోని కొండ్రెడ్డి స్వగృ హానికి వచ్చి ఆయనను సాధనంగా సన్మానించి రాబోయే ఎన్నికల్లో నాకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఇరువరు నాయకులు విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వైకాపా నాయకులు దోచుకోవ డం, దాచుకోవడం తప్ప ఒరగబెట్టింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, పేదల భూ ముల ఆక్రమణ, దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులతో భయ బ్రాంతులకు గురి చేయడం జరుగుతోందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం నిర్వహిం చాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. తెదేపా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇరువురు నాయకులు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, మండలంలోని టీడీపీ, జనసేన నాయకులు, నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సామాజిక కార్యక్రమంలో భాగంగా అన్నదానం

కడప కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త

కీ.శే.నూకనబోయిన గంగన్న యాదవ్ (డాక్యుమెంటర్ రైటర్) 14వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కడప పాత రిమ్స్‌లోని నిరాశ్రయుల వసతి గృహంలో ఆయన తనయుడు డాక్యుమెంట్ రైటర్ నూకబోయిన శివ యాదవ్ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శివ యాదవ్ మాట్లాడుతూ తన తండ్రి డాక్యుమెంట్ రైటర్ గంగన్న యాదవ్ 14వ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో తన తండ్రి పేరు మీద పేదలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## బీసీలకు బీజేపీ పెద్దపీట

- అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేష్

బి.కొత్తకోట, మార్చి 5, ప్రభాతవార్త



ప్రధాని మోదీ బీజేపీ కేంద్ర పాలనలో బీసీలకు పెద్దపీట వేసి అన్ని రకాలుగా ఆదుకుందని అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ కొనియాడారు. మంగళ వారం బి.కొత్తకోటలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి.కొత్తకోట నగర పంచాయతీలోని అణగారిన బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒరెండున్నర లక్షలకు పైగా జనాభా కలిగిన బేడా బుడగ జంగం కులం కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఎస్సీ జాబితాలో ఉన్నా ఆంధ్ర రాష్ట్రంలో అవకాశం లేకపోవడం విచాకరమన్నారు. బీసీ కులాల రక్షణతో పాటు వారి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత చేసిందని అయితే రాష్ట్ర ప్రభుత్వం చేయకపోవడంపై ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర పథకాలను రాష్ట్రం తమవని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామదాస్, రాష్ట్ర గిరిజన మోర్చ కోకన్వీనర్ కావిడి రవీంద్ర, గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, గోపీ, శోభారాణి, మురళీ, నియోజకవర్గ కన్వీనర్ మంగంరాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా బీరంగి బండెన్న స్వామి ఆలయం

- 22 విగ్రహాలతో పర్యాటకంగా అభివృద్ధి

బి.కొత్తకోట, మార్చి 5, ప్రభాతవార్త



తంబళ్లపల్లె నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన శ్రీ బండెన్న స్వామి ఆలయం రాయలసీమకే తలమానికంగా ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోంది. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండలం బీరంగి గ్రామంలో గూగుట్టకోనలో వెలసిన బండెన్న స్వామి ఆలయంలో ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఉతనసవాలు జరుగుతాయి. 7న శివకోటి అర్చన అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. 8 మహాశివరాత్రి రోజున ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. 8 రాత్రి హరికథలు, కోలాటాలు, చెక్క బజనలు ఉంటాయి. 9న ఉపవాస కార్యక్రమం ఉంటుందని ఆలయ పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి తెలిపారు. భక్తి భావం దైవారాధన పెరిగిన రోజుల్లో విశిష్టత పద్ధతులతో నిర్మించిన బండెన్న స్వామి ఆలయానికి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పూజలు నిర్వహిస్తుంటారు. బండెన్న స్వామి ఆలయ వివరాల్లోకి వెళ్తే బి.కొత్తకోట మండలం బీరంగి గ్రామంలో లక్ష్మీపతి స్వామి వ్యవసాయం చేసుకుంటూ తన తల్లిదండ్రులతో జీవనం సాగించే వారు. ఒక రోజు దినచర్యలలో భాగంగా తన తండ్రితో కలిసి పొలంలో మడకతో దుక్కిదున్నుతుండగా అకస్మికంగా మడక దున్నుతున్న ఎద్దులు బెదిరిపోయి పరుగులు పెడుతుండడంతో అటుగా లక్ష్మీపతి స్వామి కూడా వాటి వెంట పరిగెత్తాడు. ఎక్కడికి పోతునానవ్ ఆగు అనే కంటికి కనపడని పలుకులతో ఓ శబ్దం వినపడడంతో లక్ష్మీపతి స్వామి వెనుతిరిగి చూడగా రెండడుగుల శ్రీబండెన్నస్వామి రాతి విగ్రహం కనపించడం జరిగింది. అప్పటి నుంచి ఆ విగ్రహానికి పూజలు చేస్తూ ఉండేవారు. ఒక రోజు బండెన్న స్వామి నిధురించు సమయాన బండెన్న స్వామి స్వప్నంలో కనబడి ఇలా చెప్పడం జరిగింది. నాకు బీరంగి గ్రామంలో గూగుట్టు కోనలో ఆలయం నిర్మిస్తే భక్తుల కోర్కెలు తీర్చి దేవుడుగా ఆలయంగా పూజలు అందుకుంటానని సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి ప్రసాదిస్తానని చెప్పడంతో అప్పటి నుంచి 2014 సంవత్సరం అక్టోబరు 9న బండెన్న స్వామి నిర్మానం చేపట్టారు. ఇలా నాటి నుంచి నేటి వరకు భక్తిశ్రద్ధలతో ఇక్కడ పూజలు చేయడం జరుగుతోంది. ఈ ఆలయం సమీపాన వేసవిలో కూడా నీరు ప్రవహించడం విశేషం. ఈ శివరాత్రి నుంచి బండెన్న ట్రస్టు ద్వారా నిత్యాన్నదానం ప్రారంభిస్తున్నట్లు పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి తెలిపారు. బండెన్న స్వామి ఆలయం భకక్తులు నిత్యం కొలిచే దైవంగా తీర్చుదిద్దుతామనానరు. పీఠాధిపతి లక్ష్మీస్వామి భక్తులు కోర్కెలు తీర్చే ఆలయం పర్యాటక స్థలంగానూ అభివృద్ధి చెందుతుతోంది.

## టీడీపీ విజయానికి అందరూ కృషి చేయాలి

- రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రామాపురం, మార్చి 5, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా విజయానికి అందరూ మద్దతు పలికి కృషి చేయాలని రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లె పంచాయతీ బీదవాండ్లపల్లి, సరస్వతిపల్లె గ్రామంలో ఆయన మంగళవారం పర్యటించి తెదేపాను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీడీపీ రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్‌రెడ్డి, అనంతరెడ్డి, టీడీపీ నాయకులు భాస్క ర్ నాయుడు, అన్నయ్య, శివయ్య, భూషణ్‌రెడ్డి, రంగారెడ్డి, పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి

రామాపురం, మార్చి 5, ప్రభాతవార్త



మండలంలో గ్రామ పంచాయతీలో రైతులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్క రించాలని మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఆయన తహసీల్దారు శ్రీనివాసులుతో రైతుల సమస్యలు 1బి,అడంగల్, ఇంటి పట్టాలు, భూ సమస్యలు ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయనకు తెలిపారు. కార్యక్రమంలో డీటీ అరవింద్ కిశోర్, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, వెంకటరెడ్డి నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంద కుటుంబాలు తెదేపాలో చేరిక..



జమ్మలమడుగు, మార్చి 5, ప్రభాతవార్త

మైలవరం మండలం చిన్నకొమెర్ల గ్రామంలో మంగళ వారం బాబూ ష్యూరిటీ- భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో తెదేపా జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. వంద కుటుంబాలు ఈ సందర్భంగా తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ఆయన కోరారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాటిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, పొన్నతోట శ్రీనివాసులు, పాపిరెడ్డి, సూర్యపెద్దిరాజు, కొండయ్య యాదవ్, గణేష్‌రెడ్డి, జనసేన పార్టీ నాగార్జున, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటిపన్ను బకాయిలు చెల్లిస్తే వడ్డీ మాఫీ

మున్సిపల్ కమీషనర్ ప్రమీల



మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :

మార్చి 31లోపు ఇంటిపన్ను బకాయిలు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ ప్రమీల తెలిపారు. ఈ మేరకు వడ్డీ మాఫీపై ప్రభుత్వం జీఓను జారీ చేసిందన్నారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో చెల్లించని బకాయిలపై ఉన్న వడ్డీ మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. బకాయిలున్న ఇంటి యజమానులు త్వరగా చెల్లించి వడ్డీమాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే పట్టణంలో పన్నుల వసూళ్ళ కోసం రెవెన్యూ అధికారులు టీమ్‌లుగా ఏర్పడి ప్రజలకు తెలియజేయడం జరుగుతోందన్నారు. మైకెసెట్ ద్వారా అనౌన్సమెంటు చేస్తున్నట్లు తెలిపారు. పన్నుల వసూళ్ళకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు పన్నులు వసూలు చేసేందుకు కూడా చర్యలు తీసుకొంటామన్నారు. జిల్లాలో ఇప్పటికే మదనపల్లె మున్సిపాలిటి పన్నుల వసూళ్ళలో ముందుంజలో ఉంది.

# మహాశివరాత్రికి ప్రత్యేక ఆర్టీసి బస్సులు

డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి



మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :

మహాశివరాత్రి సందర్భంగా మదనపల్లె వన్‌డిపో నుంచి ప్రత్యేక ఆర్టీసి బస్సులు విరివిగా నడపనున్నట్లు డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 8న మహాశివరాత్రి పండగ సందర్భంగా తంబళ్లపల్లె మల్లయ్యకొండ, అంగళ్ళు మల్లయ్యకొండకు విరివిగా బస్సులు నడుపుతామన్నారు. మదనపల్లె నుంచి మల్లయ్యకొండ కిందకు 18బస్సులు, బి.కొత్తకోట నుంచి 10బస్సులు, పెద్దమండ్యం నుంచి రెండుబస్సులు, మొలకలచెరువు నుంచి రెండు బస్సులు, తంబళ్లపల్లె రాగిమానునుంచి కొండకిందకు 8బస్సులు, కొండపైకి 40బస్సులు, మదనపల్లె నుంచి తిమ్మమ్మ మర్రిమానుకు 3బస్సులు, అంగళ్ళు మల్లయ్యకొండకు 8బస్సులు నడపనున్నట్లు తెలిపారు. భక్తాదులు ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆదిత్య ప్రిన్సిపాల్‌కు లైఫ్‌టైమ్ అచీవ్మెంట్ అవార్డు

మదనపల్లె, మార్చి 5 ప్రభాతవార్త :



ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబుకు జీవిత సాఫల్య పురస్కారం (లైఫ్‌టైమ్ అచీవ్మెంట్) అవార్డు ప్రధానం చేశారు. జాతీయ స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంజలిజెన్స్ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ రీచర్చ్ సొసైటి హైదరాబాద్ వారు అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ దీక్షితులు, పద్మా అవార్డు గ్రహిత డాక్టర్ అమిగాని మంజుల, రిటైర్డు ఐఏఎస్ అధికారి చక్రపాణిలు అవార్డు గ్రహిత ప్రిన్సిపాల్ దంపతులను శాలువుతో ఘనంగా సత్కరించారు. సాంకేతిక విద్య, భవిష్యత్తు ఇంజనీర్లు తయారు చేయడంలో ఆయన చూపిన శ్రద్ధ వల్ల ఈ అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు. ఆయనకు అవార్డు రావడం పట్ల ఛైర్మెన్ రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు నాగమల్లారెడ్డి, డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డిలు అభినందించారు.

# కరాటేలో కేశవరెడ్డి విద్యార్థులు ప్రతిభ

మదనపల్లెక్రైం, మార్చి 5 ప్రభాతవార్త :



గుంటూరుజిల్లా చిలకలూరిపేటలో గత మూడు రోజుల క్రితం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో కేశవరెడ్డి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. మదనపల్లెలోని కేశవరెడ్డి స్కూల్ నిమ్మనపల్లె బ్రాంచ్‌కు చెందిన 16మంది విద్యార్థులు ఓపెన్ కటా గ్రాండ్ చాంపియన్సిఫ్‌లో పాల్గొ 17బంగారు పతకాలు, 5రజితం, 4కాంశ్య పతకాలు సాధించారు. గెలుపొందిన విద్యార్థులను ఛైర్మెన్ కేశవరెడ్డి, ఏజీఎం నరసింహారెడ్డిన, స్కూల్ ప్రిన్సిపాల్ రాజేశ్వరిలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కరాటే వంటి సెల్ఫ్ డిపెన్స్‌కోర్సు నేర్చుకోవడంవల్ల వారికి మానసిక స్థైర్యాన్ని పెంచుతాయని తెలిపారు. ఈ సందర్బంగా కరాటే మాస్టర్ డాక్టర్ డి.సదాశివను అభినందించారు.

# సారాకాచే నల్లబెల్లం పట్టివేత

రామసముద్రం, మార్చి 5 ప్రభాతవార్త :

మండలంలోని మానేవారిపల్లె పంచాయితీ చీమనపల్లె క్రాస్ వద్ద స్థానిక ఎస్‌ఐ తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓ ఆటోలో ఇద్దరు వ్యక్తుల పదిమూటలు నల్లబెల్లం, పదిలీటర్ల నాటుసారాతో పట్టుబడ్డారు. వీరు పుంగనూరు మండలం పత్రపల్లిలతాండాకు చెందిన ఈశ్వర్‌నాయక్, అతనిభార్య అమరావతిలుగా గుర్తించారు. వీరి వద్ద నుంచి ఇంకా దాచివున్న 72మూటలు బెల్లంతో పాటు ఇద్దరిని అరెస్టు చేసి, ఆటోను స్వాధీనం చేసుకొన్నారు. వీరిని ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# కోడు రాకముందే ప్రచారాల జోరు

వాలంటీర్ల ద్వారా చీరలు,బ్యాగులు పంపిణీ

రైల్వేకోడూరు, అర్బన్, మార్చి 5, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎలక్షన్ కోడ్‌కు పదిరోజుల ముందే, వైయస్సార్సీపి అభ్యర్థిని ఖరారు చేయనప్పటికి ఆయనకే ఖరారు అవుతుందని యువజనతో నియోజకవర్గంలో ప్రచారాల జోరు ఊపుందుకున్నాయి ఒకేనా. నియోజకవర్గంలో దాదాపు అన్ని గ్రామలలో వెలుగు అనిమేటర్లు, కార్యకర్తలు, వాలంటీర్లు ద్వారా ఇంటింటికి చిరలు. బ్యాగులు పంపిణి చేశారు. మళ్లి జగనన్న నే గెలచాలని ,ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రతినిధులైన ఎంపీ,ఎమ్మెల్యే ఫోటోలతో ఉన్న బ్యాగును ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయండి అని రాసిఉన్న బ్యాగుతో సహా చిరలు పింపిణి చేయడం జరిగింది. ఎలక్షన్ కోడ్ రాకమునుపే ప్రచారంలో ఇంత ఆర్భాటంగా పోతున్న ఇప్పుడున్న అధికార పార్టీ ఓటమి భయంతోనే ఇలా చేస్తుందని అక్కడక్కడ ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికి స్తానిక ఎమ్మెల్యేని అభ్యర్థి అని ఖరారు చేయకమునుపే ఇలా చేయటం విడ్డూరంగా ఉందని మరి కొందరు ఇలా ఏమిటో ఎప్పుడు ఎలక్షన్‌లో లేని విధంగా ఈ ఎలక్షన్ జరుగుతుందని విడ్డూరంగా ఎదురు చూస్తున్నట్లు తెలుస్తుంది. మంగళవారం నియోజకవర్గంలోని మాధవరం పూడు అయ్యవారిపల్లి వంటి పలు గ్రామల్లో చిరలను ఇంటింటికి పంపిణి చేసి ప్రచారాన్ని మొదలేట్టారు.

# హెచ్పీసీఎల్ లో 7న ఎమర్జెన్సీ మాక్ డ్రిల్

సిద్ధవటం,మార్చి 5,ప్రభాతవార్త:

సిద్ధవటం మండలం భకరాపేట హెచ్పీసీఎల్ డిపోలో ఈ నెల 7వ తేదిన ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించినట్లు సీనియర్ టిపో మేనేజర్ బి మన్మధరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు గురువారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో డిఎంఏ జిల్లా అధికారులు ఆధ్వర్యంలో ఈ ఎమర్జెన్సీ మాక్ డ్రీల్ నిర్వహిస్తామన్నారు. మాక్ డ్రిల్‌లో ఎన్డీఆర్ఏఫ్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, మార్చి 05 ప్రభాతవార్త॥



ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఓటర్లను ప్రభావితం చేసేందుకు విలువలేని చీరలు పంపిణీ చేయడం సిగ్గుచేటని ప్రజలు మహిళలు అసహించుకుంటున్నారని రాష్ట్ర ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి మరో మోసానికి తెర లేపారన్నారని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పట్టణంలోని తిరుపతి రోడ్డు మార్గంలోని రజకుల కాలనీ, నాయి బ్రాహ్మణకాలనీ, విశ్వబ్రాహ్మణ కాలనీ, జర్నలిస్టు కాలనీలలో తెదేపా- జనసేన నాయకులతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా తిరిగి తెదేపా ప్రవేశపెట్టనున్న పథకాలను వివరించారు. ఈసందర్భంగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి బాజా భజంత్రీలు, బానా సంచాలతో పలుచోట్ల ప్రజలు మహిళలు అడుగడుగునా హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు భూ ఆక్రమణలు ,అక్రమ ఇసుక, మైన్సు, వైన్సులతో వేలకోట్లు సంపాదించి ఓటర్లను కొనాలని చూస్తున్నారని ఆరోపించారు. వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు ఎన్ని ఎత్తులు వేసిన జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మిఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. వైసీపీ పాలనలో కార్మికులకు పనిముట్లు లేవు, నిరుద్యోగులకు ఉద్యోగాల్లేవు, కార్పోరేషన్లలో నిదుల్లేవు, విద్యుత్ , ఆర్టీసీ చార్జీలు, పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెంచి ఆఖరికి చెత్తమీద కూడా పన్ను వేసే ఆలోచన జగన్‌మోహన్‌రెడ్డికి రావడం రాష్ట్ర ప్రజల దురదష్టమని అన్నారు. వ్యవస్థల్లి చెప్పుచేతల్లో పెట్టుకుని ప్రతిపక్షాలపై తీవ్ర ఇబ్బందులకు గురిచేసి అధికారుల్ని బలిపశువులు చేయడం తగదన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే రంగాల వారిగా గుర్తించి అందరికి సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించడమే తెదేపా లక్ష్యమన్నారు.

# ఘనంగా రామ్మోహన్‌రావు 19వ వర్ధంతి

పీలేరు, మార్చి 05 ప్రభాతవార్త॥



స్థానిక డిపో ఆవరణంలో నేషనల్ మజ్దూర్ యూనియర్ వ్యవస్థాపకులు రామమోహన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి 19వ వర్ధంతిని అన్నమ్య జిల్లా ఎన్ఎంయూప కార్యదర్శి పీఎస్ఎంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రామ్మోహన్‌రావు యూనియన్‌కు చేసిన సేవలు, ఎస్‌బీటీ, ఎస్ఆర్‌బీఎస్ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎం బండ్లకుమార్, సీఐ సుబ్బమ్మ, ట్రాఫిక్ సూపర్‌వైజం బాబునాయక్, బీఎస్ఎం రెడ్డెప్ప, డిపో ప్రెసిడెంట్ సీవి.రమణ, బీఆర్‌బీ నాయక్, హెచ్ఎం నాయుడు, ఆదినారాయణ, విపి నాయుడు, ప్రసాద్, హరి, రఘు, హరి, ఎన్ఎంయూ నాయకులు పాల్గొన్నారు.

# అభివద్దిని చూసి ఆదరించండి

పీలేరు, మార్చి 05 ప్రభాతవార్త॥



పీలేరులో జరిగిన అభివద్దిని చూసి ఆదరించాలని జిల్లా పంచాయతీ రాజ్ అభివద్ది సలహా మండలి సభ్యులు డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. మంగళవారం స్థానిక పెద్దమసీదు వీధిలో ముస్లీం మైనారిటీల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-2019లో వైఎస్సార్ ప్రభుత్వాన్ని ఆదరించారని 2024లో కూడా రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. పీలేరులో ఇప్పటి వరకు జరిగిన అభివద్ది వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, 15 వేల ఇంటిపట్టాలు రిజిస్ట్రేషన్ చేయించారని పార్కులు, అన్ని కులమతాలుకు వేరువేరుగా శ్మశాన స్థలాలుపీలేరు పట్టణంలో 44 ఆర్ఓ ప్లాంట్లుద్వారా ప్రతికుటుంబానికి రోజూ స్వచ్ఛమైన నీరు అందిస్తున్నారని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పీలేరును మరింత అభివద్ది పథంలో నడిపిస్తామన్నారు. అనంతరం లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన చేసిన ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటీసీ ఇబ్రహీం, వార్డుమెంబర్లు హబీబ్, పరమేష్, రమణ, షాజహాన్, మైనారిటీ నాయకులు మునీర్, మసూద్, గడిబాషా, అత్తార్ గౌస్‌బాషా, రఫీ, జిలానీ పాల్గొన్నారు.

# జగనన్న పాలనతోనే పేదలందరికి న్యాయం

రాజుపాళెం, మార్చి 5, ప్రభాతవార్త.



జగనన్న పరిపాలనలో ప్రతి పేదవారి కుటుంబంలో వెలుగులు నిండాయని మరొక మారు జగనన్న ముఖ్యమంత్రిని చేసుకుంటే వారి బ్రతుకులు మారిపోతాయని, వారి పిల్లలకు మంచి విద్యతో భవిష్యత్ బాగుపడటం కాయమని ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన రాజుపాళెంలో స్థాని నాయకులు ఇంద్రాసేనారెడ్డి,ప్రతాపరెడ్డి ,వెంకటసుబ్బారెడ్డిల ఆద్వర్యంలో నర్వహించిన ఇంటింటి ప్రచారంలో రాచమల్లు కిరణ్ ఇంటింటికి తిరిగి ప్రజలను కలుస్తూ జగనన్న పాలనలో అమలు అయిన సంక్షేమ పథకాలు వాటి వలన కలిగిన మేలును విరిస్తూ ,మళ్ళీ జగనన్నకు ఓటు ఎందుకు వేయాలో ఆయననే ముఖ్యమంత్రిని చేసుకుంటే జరిగే మేలు పేదల బ్రతుకుల్లో జరిగే మర్పును తెలియజేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమ్ముడు రాచమల్లు శివప్రసాదరెడ్డి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో యువనాయకులు రాఘవేంద్రారెడ్డి,వెలవలి నారాయణరెడ్డి, రాజారాంరెడి ,వెంకటరెడ్డి,సూర్యనారాయణరెడ్డి, గోవర్దన్‌రెడ్డి, శివశంకరెడ్డి,జా నానందు,రాజశేఖర్‌రెడ్డి,వెంగళాయపల్లె శ్రీనివాసులరెడ్డి, బలరామిరెడ్డి,రంగారెడ్డి,జగదీశ్వరరెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

# మహిళా కిడ్నాప్‌పై పోలీసులకు ఫిర్యాదు

రామసముద్రం, మార్చి 5 ప్రభాతవార్త :

మండలంలోని దిగువ హరిజనవాడకు చెందిన ఓ మహిళను గత పదిరోజుల క్రితం కిడ్నాప్ గురైందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిడ్నాప్‌కు గురిచేసిన వ్యక్తి వరుసకు భావ అని అతను వివాహం చేసుకోవాలని బెదిరిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి నుంచి మహిళ తప్పించుకొని తన తండ్రి వద్దకు చేరుకొని తెలపగా తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

పులివెందుల టౌన్, మార్చి 5, ప్రభాతవార్త ॥




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్1 ఆధ్వర్యంలో అహోబిళాపురంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధులైన జ్వరము, దగ్గు, తదితర దరిచేరవన్నారు. దోమకాటు నివారణ కోసం దోమతెరలు వాడాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ వేసవిలో అధిక ఉష్ణోగ్రత ప్రభావంతో డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉన్నందున నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ వంటివి తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుదీర, డాక్టర్‌సి.బాలనారాయణ,అధ్యాపకులు పాల్గొన్నారు.

# వైఎస్ వివేకా హత్యకేసులో టీడీపీ నిరాధార ఆరోపణలు

పులివెందుల రూరల్, మార్చి 5, ప్రభాతవార్త ॥



మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కుటుంబంపై టీడీపీ నిరాధార ఆరోపణలు చేస్తోందని పులివెందుల వైఎస్ఆర్‌సీపీ యువ నాయకులు రామ్‌లక్ష్మణ్‌రెడ్డి మండిపడ్డారు. పులివెందుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు స్క్రిప్ట్ రాసి దర్శకత్వం వహించిన ఈ గ్రాండ్ డ్రామాలో నర్రెడ్డి సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి పాత్రదారులుగా మారారని, వారికి మద్దతుగా బీటెక్ రవి అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలను రాజకీయంగా ఎదుర్కోలేక టీడీపీ అధినేత చంద్రబాబు గత మూడేళ్లుగా వివేకానందరెడ్డి హత్యపై సీబీఐ దర్యాప్తును తప్పుదోవ పట్టిస్తూ సునీతకు ఎమ్మెల్యే టికెట్టు ఇప్పించి మొత్తం విచారణను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తప్పుడు ఆరోపణలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల పరువు తీస్తున్నారని టీడీపీ నాయకులపై ఆయన మండిపడ్డారు. వివేకా హత్య సమయంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని, టీడీపీ నేతల కాల్ రికార్డులను పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థివిభాగం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టిన సీఎం జగన్

– నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి



వేంపల్లె, మార్చి 5, ప్రభాతవార్త ॥

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నెట్టారని టీడీపీ పులివెందుల ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. మంగళవారం వేంపల్లెలోని గండిరోడ్డు, ఇమామ్‌నగర్, సంగంవీధి, వడ్డెవీధి, కాపువీధి, తదితర ప్రాంతాల్లో బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా టీడీపీ పులివెందుల ఇన్‌ఛార్జి బీటెక్ రవి, ఆయన సతీమని లతారెడ్డిలు ఇంటింటికి తిరిగి టీడీపీ పార్టీ అమలు చేసే సూపర్‌సిక్స్ పథకాలన ప్రజలకు తెలిపారు. అలాగే సంగంవీధిలో టీడీపీ నాయకుడు వేమ కుమార్ ఆధ్వర్యంలో బలిజ సంఘం ఉపాధ్యక్షుడు ఎడాల శ్రీనివాసులు, జగదీష్, దినేష్, ప్రసాద్‌తో పాటు మరో 10 కుటుంబాలు టీడీపీలో చేరారు. దీంతో పార్టీలో చేరిన వారికి బీటెక్ రవి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజల నుండి విశేష స్పందన వస్తోందన్నారు. సీఎం అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిందన్నారు. బంగారు భవిష్యత్తు ఉన్న రాష్ట్రానికి దశ, దిశ లేకుండా చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్. నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, ఆర్‌వి రమేష్, రెడ్డికిషోర్, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, రామగంగిరెడ్డి, తెలంగాణ వలి, వేమకుమార్, మడక శ్రీనివాసులు, మహమ్మద్, జబీబుల్లా, డక్కా రమేష్, మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావు, మాజీ సర్పంచి శ్రీరామిరెడ్డి, వేమకుమార్, భాస్కర్, గోటూరు నాగభూషణం, పి.వి.రమణ, ఆది, పీరాసాహెబ్, ఫయాజ్, గోగుల మల్లికార్జున,మారుతి,రమణ,మహబూబ్‌షరీఫ్, శేషారెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అనాథ శవానికి అంత్యక్రియలు చేయడం అశ్వమేధ యాగంతో సమానం

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరులో భాగ్యలక్ష్మి(60) అనే వృద్ధురాలు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా హాస్పిటల్ సిబ్బంది పత్రికా ప్రకటన ఇవ్వగా బంధువులు ఎవరు లేకపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్‌రావు, ట్రెజరర్ భార్గవ్ సాయి, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్ర, కృపఅగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్‌బాబు, దస్తగిరి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా హజరత్ షా ఆలీ గంజే షాహిద్ బాబా రహమతుల్లా అలైహి ఉరుసు



చిన్నమండెం, మార్చి 5(ప్రభాతవార్త):

మండల కేంద్రంలో వెలసిన హజరత్ షా ఆలీ గంజే షాహిద్ బాబా రహమతుల్లా అలైహి ఉరుసు సోమ, మంగళవారాలలో అత్యంత ఘనంగా దర్గా కమిటీ సభ్యులు హిందూ, ముస్లిం సోదరులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉరుసు కార్యక్రమానికి కడప గురువు ఆరీఫుల్లా మహమ్మద్ మహమ్మదుల్హుసిని లిఫ్టిపుల్ కాదరి పాల్గొని దర్గాలో గంధం ఎక్కించారు. ఫాతేహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉరుసులో ఢిల్లీ, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, ముంబై గాయకులచే గొప్ప ఖవ్వాలీ పోటీలు నిర్వహించారు. ఉరుసు రోజు ఖవాలీ పోటీల ఖర్చు, గంధం రోజు దర్గాలో అన్నదానం ఖర్చు, ప్రముఖ వ్యాపారవేత్త ఏజాస్‌ఆలీఖాన్ తన తండ్రి కీ.శే. షాబాద్‌ఆలీఖాన్ జ్ఞాపకార్థం నిర్వహించారు. ఫకీర్ల విన్యాసాలు, బళ్లారి డ్రమ్ము శబ్దాలు వీక్షకులను అలరించాయి. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, టీడీపీ రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు దర్గాలో ప్రార్థనలు చేశారు. హిందూ, ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు చేశారు.

# ప్రెస్‌క్లబ్ స్థలం కోసం కలెక్టర్‌కు విలేకరుల వినతి పత్రం

రైల్వేకోడూరు,అర్బన్,మార్చి 05,ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గ విలేకరులందరూ సంఘటితమై ప్రెస్క్లబ్ ఏర్పాటు చేసినందుకు గాను స్థలం కేటాయించాలని కలెక్టర్ అబిషిక్త్ కిషోర్‌కు కోడూరు తాసిల్దార్ ఆఫీస్ నందు వినతిపత్రం అందజేయడం జరిగింది. సమాజం కోసం,ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారదిలా పనిచేసే జర్నలిస్టుల యోగక్షేమాలు,సంక్షేమం, భద్రతను దృష్టిలో ఉంచుకొని వారికి స్థలం కేటాయించి,దానికి సంభందించిన నిధులు కూడా కేటాయించాలని కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి, కచ్చితంగా పరిశీలించి విలేకరులకు రావలసిన, కావలసిన స్థలాన్ని ప్రభుత్వానికి లోబడి ప్రెస్ క్లబ్ ఐదు పెంట్లు కేటాయిస్తామని తెలిపారు.

# అట్లూరు వైకాపా ఎంపీపీ టిడిపిలో చేరిక



అట్లూరు,మార్చి 05,ప్రభాతవార్త:

అట్లూరు మండలం అధ్యక్షుకాలు పొత్తు పి రమాదేవి,ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య మంగళవారం అట్లూరు క్రాస్ రోడ్ శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి ఆలయం వెనుక భాగాన బద్వేల్ తనయుడు యువ నాయకుడు రితీష్ రెడ్డి,నియోజకవర్గం అభివృద్ధి బొజ్జ రోశన్న ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య అనుచర వర్గం మొత్తం సుమారు 400 కుటుంబాల వారికి కండువాలు కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు.టిడిపిలో చేరడంతో రితీష్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం యువ నాయకుడు రితీష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి శ్రేషులనుంచి వచ్చిన స్పందన కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది ఇదే దూకుడు ప్రజల్లోకి మరింత ఉధృతంగా వెళ్లాలని పార్టీ నియోజకవర్గ నాయకత్వం భావిస్తుంది.ప్రత్యర్థి పసిగట్టలేని వ్యూహాలతో టిడిపి ఫుల్ జోష్లో ఉంది.ఒక్కసారిగా జూలు విదిలిచ్చి ముందుంకు సాగుతుంది.యువ నాయకుడు ప్రసంగం అత్యంతం ప్రజలను ఉర్రతులుంగించింది.నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల కురుక్షేత్రంలో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.ఇందులో భాగంగా ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తూ మరోవైపు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.మంగళవారం సభలో వైసీపీ విధానాలను తూర్పారబట్టారు.సఅఎం అలసత్వాన్ని నిరుద్యోగ యువతను మోసగించిన వైనాన్ని వివరించారు. అంచనాలకు మించి జనం రావడంతో రెట్టింపు పైన ఉత్సాహంతో యువ నాయకుడు రితీష్ రెడ్డి ప్రసంగించారు.సభ సూపర్ సక్సెస్ కావడంతో టిడిపి శ్రేణుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది.పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సారి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్న గుర్తు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచెరి సూర్యనారాయణ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి,నందగోపాల్ రెడ్డి,బద్వేల్ ఎస్సి సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ,కొళ్ళువెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి,ఉపతిసుబ్బారెడ్డి,పొత్తపినరసింహ,ఈశ్వర్ రెడ్డి,బొవిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి,నర్సా రెడ్డి,బొవిళ్ళ నరసింహారెడ్డి,బొవిళ్ళ జైకృష్ణారెడ్డి,శివయ్య స్వామి, జగదీశ్వర్ రెడ్డి దున్నుతుల విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ

బద్వేలు అర్బన్ , మార్చి 05 ప్రభాతవార్త :



డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, జిల్లా నాయకులు చంద్రశేకర్ చేతుల మీదుగా డీవైఎఫ్ఐ 2024 డైరీనీ మంగళవారం సుందరయ్య భవనం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీవైఎఫ్ఐ యువజన సంఘం రాష్ట్రంలో నిరుద్యోగ యువతి, యువకుల సమస్యల పై పోరాడుతూ , ఉద్యోగాల కల్పన కోసం యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ శాఖలలో పోస్టులు భర్తీచేయక 5 సంవత్సరాలు పూర్తి అవుతోందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చింది శూన్యమన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చిన్ని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, జిల్లాలో వివిధ శాఖలలో ఉన్న ఖాళీ పోస్టులను ముంపుగ్రామాల యువతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారి ద్వారా ఖాళీలను భర్తీ చేయాలన్నారు. జిల్లాలో అనేక వనరులు ఉన్నప్పటికీ వాటి ఆధారంగా పరిశ్రమలు పెట్టిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రబుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు శివకుమార్, డేవిడ్ రాజు, నరసింహ, తులసి ఈశ్వర్ , మస్తాన్, షరీఫ్, బాల గుర్రయ్య,రమణారెడ్డి ,ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్య సాధన కలిగి ఉండాలి

బద్వేలు, మార్చి 05 ప్రభాతవార్త :



ప్రతి విద్యార్థి లక్ష్య సాధన కలిగి, అందు కోసం పాటు పడాలని హాస్టల్ వార్డన్లు పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్సీ-1 హాస్టల్‌లో 10వ విద్యార్థినిల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డన్లు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినిలు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న సంక్షేమ హాస్టల్‌కు మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ-1 బాలికల హాస్టల్‌లో ప్రతి సంవత్సరం మంచి శాతంతో ఉత్తీర్ణత సాధించారని,అలాగే ఈ సంవత్సరం కూడా ఇలాగే కొనసాగి నూటికి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని వారు ఆకాంక్షించారు. 10 వతరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు చదువుకు పాఠశాలకు, విద్యాబోధన చేసిన గురువులకు, క్రమశిక్షణ నేర్పిన హాస్టల్ వారికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్ లక్ష్మిదేవి, బాలమ్మ, సుబాష్ చంద్ర, ప్రసాద్, హరిక్రిష్ణ, మదుసూదన్‌రెడ్డి,హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బి.కోడూరు ఆర్తి ఉమెన్ సెంటర్ ప్రతినిధిగా రామలక్షుమ్మ

బద్వేలు, మార్చి 05 ప్రభాతవార్త :

బద్వేలు నియోజకవర్గంలోని బి.కోడూరు మండలానికి ఆర్తి ఉమెన్ సెంటర్ ప్రతినిధిగా రామలక్షుమ్మను సంబంధిత సెంటర్ ద్వారా ఎంపిక చేశారు. మండలంలో మహిళా సాధికారత పై అవగాహన కల్పించేందుకు ఆర్తీ ఫౌండేషన్ ఉమెన్ సెంటర్ ప్రతినిదిగా మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలతో మమేకమై పనిచేస్తానన్నారు. నాపై నమ్మకంతో నన్ను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫౌండేషన్ ద్వారా సమాచారం పొందేందుకు 8555062485 నంబరును సంప్రదించాలన్నారు.

# మాజీమంత్రి రఘువీరారెడ్డిని కలిసిన వేంపల్లె నాయకులు

వేంపల్లె, మార్చి 5, ప్రభాతవార్త ॥



మాజీమంత్రి రఘువీరారెడ్డిని వేంపల్లె కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలిశారు. వేంపల్లెకు చెందిన ఏఐసీసీ మెంబరు మూలం ధ్రువ కుమార్‌రెడ్డి, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి బీగాల రామకృష్ణలు మడకశిర సమీపంలో ఉన్న నీలకంఠాపురంలో ఉన్న రఘువీరారెడ్డిని వ్యవసాయ పొలం వద్ద కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువనాయుకులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి 400 కుటుంబాలు చేరిక

బద్వేలు, మార్చి 05 ప్రభాతవార్త :

బద్వేలు నియోజకవర్గ యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో అట్లూరులో మంగళవారం వైసీపీ నుంచి 400 కుటుంబాలు టీడీపీలోకి చేరినట్లు తెలిపారు. అట్లూరు మండల నయాకులు రెడ్డెయ్య రెడ్డి, మండల ఎంపీపీ రమాదేవి, మాజీ ఎంపీటీసీ భాగ్యమ్మ, మండలంలోని పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యకమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తనిఖీ

**వీరపునాయునిపల్లె, మార్చి 5, ప్రభాతవార్త ః**



వీరపునాయునిపల్లె మండలంలో ఎన్‌హెచ్, ఆర్అండ్‌బీ అధికారులు చాగలమర్రి–రాయచోటి ఎన్‌హెచ్ మార్గంలో ఉన్న కట్టడాలను అధికారులు తనిఖీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీకి వచ్చినట్లు ఆర్అండ్‌బీ డీఈ కళ్యాణి తెలిపారు. అలాగే ఎన్‌హెచ్ ఏఈలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే వీరపునాయునిపల్లె వద్ద బైపాస్ నిర్మాణంలోకానీ, ప్రధాన రహదారి వెంట కానీ ఎన్‌హెచ్ రహదారి విస్తరణకు వస్తుందని తెలిసి ముందుగానే కొంతమంది అధికారులు సమాచారం ఇవ్వడంతో రోడ్డుకు ఇరువైపులా, బైపాస్‌లో కేవలం డబ్బుల కోసమే తాత్కాలికంగా నిర్మాణాలు చేపట్టారు. బోర్లు కూడా వేశారు. వీటిని కూడా ఈ అధికారులు తనిఖీ చేసి వెళ్లారు. అయితే తాత్కాలికంగా నిర్మించిన షెడ్లలో భారీ ఎత్తున వసూళ్ల కార్యక్రమం జరిగిందని ప్రజలు అనుకుంటున్నారు. ఈ కట్టడాల వెనుక ప్రభుత్వ అధికారుల ప్రోత్సాహం ఉందని ప్రజలు ఎక్కడ చూసినా ఇదే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన మున్సిపల్ ఇన్‌ఛార్జి

**పులివెందుల, మార్చి 5, ప్రభాతవార్త ః**



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడిపల్లెలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నాణ్యతలో రాజీ లేకుండా డ్రైనేజి పనులు, సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో వైకాపాను మరింత బలోపేతం చేస్తా

**వేంపల్లె, మార్చి 5, ప్రభాతవార్త ః**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి తన వంతు కృషిచేస్తానని శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సతీష్‌రెడ్డి స్వగృహంలో మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టరు సల్మా, రాష్ట్ర బీసీ కార్యదర్శి బోజనపల్లె భారతిలు కలిశారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి తనను కలిసేందుకు వచ్చిన వారితో బిజీబిజీగా గడిపారు. గత మూడు రోజులుగా వేముల, సింహాద్రిపురం, తొండూరు, పులివెందుల ప్రాంతాల నుండి వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో వచ్చి సతీష్‌రెడ్డికి అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఆదేశాల మేరకు అందరి సహకారంతో అందరినీ కలుపుకుని పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషిచేస్తానని, మీ అందరి సహాయ సహకారాలతో త్వరలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి గడపకు వెళ్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

**వేంపల్లె, మార్చి 5, ప్రభాతవార్త ః**



వేంపల్లె పట్టణంలో ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని వేంపల్లె సీఐ చాంద్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం వేంపల్లెలోని మెయిన్‌బజార్‌లో గుంపులు గుంపులుగా ఉన్న వారిని ఆయన పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా ఉండరాదని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని తెలిపారు. పోలింగ్ బూత్‌లకు సమీపంలో గుంపులు ఉండవద్దని సూచించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

**– డాక్టర్ మిట్టపల్లి పుల్లారెడ్డి**

**గాలివీడు, మార్చి 1(ప్రభాతవార్త):**



విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీ వేంకటేశ్వర వైద్యశాల ప్రముఖ వైద్యులు మిట్టపల్లి పుల్లారెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రవిచంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే నిర్మాణం అవుతుందని, ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. 10వ తరగతి పరీక్షలు బాగా రాసి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంల పాఠశాల యాజమాన్యం షింటోఇమ్మాన్యుయేల్, శైజుథామస్, ఎంఎన్ఆర్ జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ అశోక్‌రెడ్డి, ప్రిన్సిపల్ నూతన్‌నాయక్, వైస్ ప్రిన్సిపల్ లిక్సన్, ఉపాధ్యాయులు గరుడప్ప, రమేష్, ఆంజనేయులు, సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు మునిసిపాలిటీలో ప్రజాపోరు యాత్ర

**మైదుకూరు మార్చి 5, ప్రభాతవార్త :**



మైదుకూరు మునిసిపాలిటీ ప్రొద్దుటూరు రోడ్డు, పాత మునిసిపల్ కార్యాలయం వీధులు, రెడ్డి కాలనీ, మూలబాట వీధులు, లేడీస్ హస్టలు వెనక వీధులు, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు మంగ్లవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకోవడానికి ఎంతో కృషి చేశారన్నారు. పట్టణ ప్రాంత ప్రజలు కూడా కేంద్ర ప్రభుత్వ పథ కాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వార్డు సచివాలయాల ద్వారా ఇప్పటికే పలు రకాల పథకాలను రైతులు, మహిళలకు ప్రత్యేకంగా రుణాల ను అందివ్వడం జరిగిందన్నారు. మోడి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రామకృష్ణా, దేవేంద్ర, కిషోర్, శేఖర్ రెడ్డి, కెపి రాయల్, శ్రీను, బాలయ్య, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటి పథకాలు పేదలపాలిటి వరం

**రాజుపాళెం, మార్చి 5, ప్రభాతవార్త.**



రాబోవు ఎన్నికలలో సైకిల్‌గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టిని గెలిపించాలని ఆరు గ్యారెంటి పథకాలు పేదలపాలిట వరంగా మారుతాయని టిడిపి ఇంచార్జ్ జి.వి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మోనికా, సోదరి హరితలు ప్రజలకు వివరించుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని కూలూరు గ్రామంలో మంగళవారం టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం స్థానిక నాయకులు శ్రీనివాసులరెడ్డి, చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. ప్రచారంలో ప్రతి ఒక్కరి పలకరిస్తూ టిడిపిని గెలిపించాలని బాబుష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటి అంటూ ఆరు గ్యారెంటీ పథకాల వలన కలిగే మేలును విరిస్తూ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి, సోదరి ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో విశ్వనాథరెడ్డి, సానావెంకటసుబ్బారెడ్డి, సహదేవరెడ్డి, మల్లికార్జుణరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, చౌరెడ్డి, దస్తగిరి, హారుణ్, మండల పరిధిలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరి జీవితానికి వెలుగు

**– లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిఎస్పీ మహబూబ్‌బాష – రక్తదానం చేసిన సిఐ సుధాకర్‌రెడ్డి**

**రాయచోటి, మార్చి 5, ప్రభాత వార్త :**



రక్తదానం మరొకరి జీవితానికి వెలుగు అని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రాయచోటి డిఎస్పి మహబూబ్ బాష అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటిటౌన్ మాజీ అధ్యక్షులు లయన్ షేక్. మహ్మద్ పుట్టిన రోజును పురస్కరించుకొని మంగళవారం రాయచోటి పట్టణం దీప బ్లడ్ బ్యాంక్ నందు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి డిఎస్పి హాజరై లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వ్యవస్థాపకులు లయన్ హరినాథరెడ్డి, అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. రక్తదానం చేసేందుకు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. నిత్యం ఉద్యోగ రిత్యా బిజిగా ఉండే అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డితో పాటు లయన్ హరినాథరెడ్డిలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారన్నారు. రక్తం గ్రూపులు వేరైనా రంగు మాత్రం ఒకటేనని, రక్తదాన ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కోశాధికారి లయన్ హరీష్ చంద్ర, లయన్ నారాయణ రెడ్డి, లయన్ చాన్‌బాషా, రక్తదాతలు, దీప బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నమండెం తహసీల్దార్‌గా ఆనందకుమార్

**చిన్నమండెం, మార్చి 5(ప్రభాతవార్త):**



చిన్నమండెం మండల రెవెన్యూ కార్యాలయ తహసీల్దార్‌గా మంగళవా రం టి.ఆనందకుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఆయన అనంతపురం జిల్లాలో పనిచేస్తూ బదిలీపై అన్నమ య్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నెలరోజులు విధులు నిర్వహించారు. అక్కడ నుండి ఆయనను చిన్నమండెం తహసీల్దార్‌గా కలెక్టర్ నియమించడంతో విధుల్లో చేరారు.

# ప్రభుత్వ పురుషుల కళాశాలలో అంతర్జాతీయ సదస్సు

**కడప మార్చి 5, ప్రభాతవార్త**



ప్రభుత్వ పురుషుల కళాశాలలోని జంతు శాస్త్ర శాఖ మరియు గ్లోబల్ ఫౌండేషన్ వారికి సంయుక్త ఆధ్వర్యంలో వన్ డే ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ సోషియో ఎకనామిక్ రిలయన్స్ ఇన్ సైన్స్ సోషల్ సైన్స్ అండ్ కామర్స్ టువర్డ్స్ సస్టైనబులిటీ అనే అంశం మీద అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సులను నిర్వహించటం వలన ప్రపంచంలోనే ప్రసిద్ధ పరిశోధనల గురించి తెలుసుకోవటానికి అధ్యాపకులకు మరియు విద్యార్థులకు దోహదపడుతుందని తెలియజేశారు. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో సుస్థిర అభివృద్ధిని సాధించడానికి సామాజిక ఆర్థిక అంశాలు ఏ విధంగా ఉపయోగపడతాయి అనే అంశాలను ఈ అంతర్జాతీయ సదస్సులో వివిధ శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో మొదటి కీనోట్ స్పీకర్ గా శాలిస్బరీ యూనివర్సిటీ అమెరికా నుండి ప్రొఫెసర్ ప్రవీణ్ సప్తర్షి మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధిలో ఆర్థిక అంశాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఆర్థిక అభివృద్ధి అనేది సామాజిక అభివృద్ధిని సాధించటంలో అడ్డంకిగా ఉండకూడదని తెలియజేశారు. రెండవ కీనోట్ స్పీకర్ గా సౌత్ కొరియా కి చెందినటువంటి గుడాకే మాట్లాడుతూ ఆహార భద్రతలో భాగంగా క్రిమిసంహారక మందులను వాడటం వలన ఏర్పడేటటువంటి దుష్ఫలితాలు వాటి ప్రత్యామ్నాయ విధి విధానాల గురించి వివరించారు. అలాగే ప్రొఫెసర్ అద్వైటోట్ శివరాయ మాట్లాడుతూ మానవుని యొక్క అభివృద్ధి గుహల జీవనం నుండి అంతరిక్ష జీవనం వరకు ఏ విధంగా అభివృద్ధి చెందిందో అలాగే ఈ క్రమంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. అంతర్జాతీయ సదస్సులో సంతోష్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ ఐక్యుఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ బి రామచంద్ర, వివిధ టెక్నికల్ సెషన్స్ కి చైర్ పర్సన్స్ గా డాక్టర్ డి వి నాగేంద్ర కుమార్ శశి దేవి, మహేష్ అరుణకుమారి శ్రీనీత శ్రీ రంజిని వ్యవహరించి చక్కగా వారి పరిశోధనలు సమర్పించిన వారికి ప్రతిభా పత్రాలను సమర్పించారు.

# వైసీపీ పార్టీ భారీ మెజార్టీ సాధించేందుకు సమన్వయ కృషి

**పలువురు నాయకులను కలిసిన నల్లేరు విశ్వనాథరెడ్డి**

**బద్వేలు అర్బన్ , మార్చి 05 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి తప్పకుండా అనతికాలంలోనే ఇచ్చిన మాటకు కట్టబడి ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి ప్రజల ఆధారాభిమానాలు పొందిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని బద్వేలు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి అన్నారు. మంగళవారం బద్వేలు మున్సిపాలిటీ, మండల పరిధిలోని పలువురు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులను నల్లేరు విశ్వనాథరెడ్డి పలువురిని మర్యాదపూర్వకంగా కలిసి వైసీపీ అభ్యర్థి డాక్టర్ సుధను భారీ మెజార్టీతో అందరం కలిసి గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యంగా కుడా చైర్మన్ గురుమోహన్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ జయసుబ్బారెడ్డి, సీనియర్ న్యాయవాది పీవీఎన్. ప్రసాద్, ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులు కేవి. సుబ్బారావు, వంకెల పోలిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయిక్రిష్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోకల మల్లేశ్వర్‌రెడ్డి, గోపవరం మండల బ్రాహ్మణపల్లె సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ క్రిష్ణారెడ్డి, సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, ఎంపీటీసీ జయసుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కౌన్సిలర్ రజనీకాంత్, వార్డు ఇన్‌చార్జి గోపాల్‌రెడ్డి, చిదానందరెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ మహబూబ్‌బాష, మల్లంపేట మల్లికార్జునరెడ్డి, బాలాయపల్లె రాజగోపాల్‌రెడ్డి పలువురు వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలందిరినీ మర్యాద పూర్వకంగా కలిసి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కోరారు. పలువురు నాయకులు విశ్వనాథరెడ్డికి సాదరంగా ఆహ్వానం పలుకుతూ శాలువా, పూలమాలతో సత్కరించి వైసీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా భారీ మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపించేందుకు తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. అనంతరం పలు ఏరియాలలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

## బీసీ. భవనానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి

**బద్వేలు అర్బన్ , మార్చి 05 ప్రభాతవార్త :**



పట్టణంలో బీసీ భవన్‌కు స్థలం కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గురు మూర్తి పేర్కొన్నారు. మంగళవారం నిద్దవటంరోడ్డులోని మహాత్మజ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు బీసీ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 50 శాతం పైగాఉన్న 139 కులాల వెనుకబడిన తరగతులవారు ఉన్నారని వారు సమావేశాలు నిర్వహించుకునేందుకు , చిన్న శుభకార్యక్రమాలు చేసుకునుటకు అనువైన ప్రుత్వ స్థలం ఇవ్వాలని పలువురు అధికారులను కోరినా ఫలితం లేదన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి బాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నబీసీ నాయకులు బద్వేలులో బీసీ భవన నిర్మాణానికి స్థలం కేటాయిం చాలని అడగకపోవడం బాధాకరమన్నారు. బీసీల ఓట్లతో ఏర్పడుతున్న ప్రభు త్వాలు బీసీల సమస్యల పట్ల, కోరికల పట్ల ప్రభుత్వాలు ఆలోచించకపోవడంతో రాబోయే కాలంలో పార్టీలకు స్వస్తి పలికే రోజులు వస్తాయన్నారు. ఈకార్యక్రమం లోహనుమంతరావు, పిచ్చయ్య, రామసుబ్బయ్య, రమణయాదవ్, మనోజ్‌కుమార్, నాగార్జున, నరసింహులు, కత్తి బ్రహ్మయ్య, మణికుమార్, సత్తార్, అన్వర్ బాష, మస్తానయ్య, వెంకటరమణ, శివకేశవ, ప్రసాద్, వెంకటరమణ, సుబ్బరా

# తెదేపా అధినేతను త్వరలో కలుస్తాం

**– అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి**

**కడప వైద్యవిభాగం, మార్చి 5, ప్రభాతవార్త**

తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సలహాలు తీసుకొని పార్టీ అధినేత చంద్రబాబునాయుడును కలుస్తామని తరువాత భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయించుకుంటామని తెదేపా కడప నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డిలు అన్నారు. మంగళవారం నగరంలోని రహ్మతీయ ఫంక్షన్ హాలులో టీడీపీ అసమ్మతి వర్గ నేతల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నేతలు మాట్లాడుతూ కడపలోని టీడీపీ నిజమైన నాయకులంతా సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కడప నగరంలో టీడీపీ జెండాను ఏ విధంగా ఎగురవేసి చంద్రబాబును సీఎం చేసుకోగలమో అనే కార్యాచరణపై చర్చించామన్నారు. తమ కష్టనష్టాలను కడపలో పార్టీ పరిస్థితిని చంద్రబాబుకు తెలియజేస్తామన్నారు. సమావేశంలో తెదేపా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కడప నాయకులు, తెదేపా కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి నుండి 100 కుటుంబాలు వైసిపిలో చేరిక

**మైదుకూరు మార్చి 5, ప్రభాతవార్త :**



మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని 22వ వార్డు వెంకట పుబ్బయ్య కాలనీలో మంగ్లవారం 100కుటుంబాల వారు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని స్పష్టం చేశారు. అనంతరము వారి కోరిక మేరకు గుడి నిర్మానానికి రెండు లక్షల రూపాయల నగదును వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గసమన్వయకర్త నాగిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మెన్ శ్రీమన్నారాయణ రెడ్డి, కె.సి లింగన్న, వార్డు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోండి

**ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి**

**ఒంటిమిట్ట మార్చి5ప్రభాతవార్త:**

మండలంలో త్రాగునీటి సమస్యలు రాకుండా ఆదికారులుతగిన చర్యల తీసుకోవాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యలయంలో మండల ఆద్యక్షుడురాలు ఆక్కి లక్ష్మిదేవి ఆద్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సభ కొద్ది రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందని వైస్ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి కి నివాళులు ఆర్పించారు. ఆయన చేసి పలు సేవలను ఆదికారులు, ప్రజాప్రతినిదులు కొనియాడారు. ఆనంతరం ఆయా శాఖ ఆదికారులు తాము చేసిన పలు ఆభివృద్ధి పనుల గురించి ఆదికారులు వివరించారు. ఆనంతరం ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వైస్ ఎంపిపి జనార్ధన్‌రెడ్డి మన మద్య లేకుండా పోవడమన దురదుష్టకరమని తెలిపారు. వేసవి కాలం కావడంలో మండలంలోని గ్రామాలలో త్రాగేనీటి సమస్యలు రాకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పెన్న పేరూరులోని ఏడో విడత భూపంఫిణి, పెన్ననది లోఉన్న సిపిడబ్ల్యుసి నీటి సరఫరా సమస్య, చింతరాజుపల్లి, చిన్నకొత్తపల్లి, నరవకాట్‌పల్లి లో వున్న నీటి సమస్యల గురించి సభ్యులు సభకు తెలియజేశారు. ఈ సమస్యలను పరిష్కారించాలని ఏఈతో చర్చి ంచారు. తరువాత మండలంలో కొత్తగా మంజురైన ఇంటిస్దలాల పట్టాలను ఆయన పంఫిణి చేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి గీతాదేవి, మండల ఆదికారులు పాల్గొన్నారు.

# కన్నెలూరులో గడప గడపకు మన ప్రభుత్వం

**జమ్మలమడుగు, మార్చి 5, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు టౌన్ 7వ వార్డు కన్నెలూరు మోటు వద్ద మేదర కాలనీ, ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి జనంతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, పథకాలను వివరించి వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ సింగరయ్య, డా.అగస్టీన్ రాజ్, కౌన్సిలర్ పొట్టిపాటి విజయ్, కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ బాషా, మార్బుల్ శ్రీను, లక్షుమయ్య, వైసీపీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

**ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ మడకల రఘురామిరెడ్డి**

**బద్వేలు అర్బన్ , మార్చి 05 ప్రభాతవార్త :**



బద్వేలు పట్టణంలోని అత్యంత పురాతన దేవాలయమైన శ్రీ రూపరాంపేట శివానంద స్వామి దేవాలయంలో ఈ నెల 8వ తేదిన మహాశివరాత్రిని పురస్కరించుకుని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి వివిధ రకాల అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ మడకల రఘురామిరెడ్డి, ఈవో శివయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూపరాంపేట శివాలయం నందు శివరాత్రి ఉత్సవాలలో భాగంగా తెల్లవారుజామున స్వామి వారిని భక్తులు దర్శించుకునేందుకు అవసరమైన అన్ని రకాల చలువపందిళ్లు, విద్యుద్దీపాలతో పాటు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు కన్నుల పండువగా శివపార్వతి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంకాలం హరికథ కాలక్షేపం నిర్వహిస్తామని కావున బద్వేలు ప్రాంత ప్రజలు స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు. స్వామివారి ఉత్సవాలలో అవసరమైన ధర్మకర్త మండలి సభ్యులు పెసల నాగరాజు, మానంశివ, ఆదూరి రవిశంకర్‌రెడ్డి, పొగతోటి పెంచలమ్మ, ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య, కొండయ్యలు ఏర్పాట్లలో భక్తులకు సహకరిస్తారన్నారు.

# చెన్నమరాజుపల్లెలో గ్రామసభ

**ప్రొద్దుటూరు క్రైం, మార్చి 5, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్‌డీపీఓ ఫ్యాక్షన్, ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామం అయిన చెన్నమరాజుపల్లె గ్రామంలో గ్రామ సభ నిర్వహించి అక్కడి ప్రజలతో మాట్లాడి ఆ గ్రామ పరిస్థితులను విచారించారు. అక్కడ ఉన్న సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఎటువంటి సమస్యలను తమకు తెలపాలన్నారు. అరౌడీ మూకలకు కౌన్సెలింగ్ నిర్వహించి గ్రామంలో పల్లె నిద్ర చేయడం జరుగుతుందన్నారు.

















